**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 02.05.2026** **సమయం: 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రాష్ట్రంలో ఆర్టీసీని మరింత బలోపేతం చేసి, కార్మికుల సమస్యలను శత శాతం పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు.
2. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల వంటి పలు హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు.
3. ప్రజా పాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వంచనకు పాల్పడుతోందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది.
4. వైద్యవిద్య ప్రవేశాల కోసం రేపు రాష్ట్రంలో నిర్వహించనున్న "నీట్-యుజీ 2026" పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

...............................................................

**రేవంత్‌రెడ్డి ఆర్టీసి**

రాష్ట్రంలో ఆర్టీసీని బలోపేతం చేస్తూ కార్మికుల సమస్యలను నూటికి శత శాతం పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆర్టీసీ మనుగడ కోసం గాజుల రామారం, బహదూర్ గూడల్లో భారీ బస్ టెర్మినళ్ల నిర్మాణానికి భూములు కేటాయించినట్లు వెల్లడించారు. సమ్మె కాలపు వేతనాల చెల్లింపు, కేసుల ఎత్తివేతతో పాటు వేతన సవరణపై సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా సంస్థ ఆదాయం పెరిగిందని, నియామకాలు చేపడుతూ ఒక్క ఉద్యోగిని కూడా తొలగించబోమని స్పష్టం చేశారు.

తమ సమస్యలపై స్పందించినందుకు కార్మిక సంఘాల నేతలు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

......MID DAY

**కిషన్ రెడ్డి**

ఈ నెల 10న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా 'పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్'ను ప్రారంభించనున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. వెయ్యి 327 ఎకరాల్లో ఒక వెయ్యి 695 కోట్ల రూపాయలతో నిర్మించిన ఈ పార్కు దేశంలోనే అతిపెద్దదిగా నిలవనుందన్నారు. హైదరాబాద్ లోని కన్హా శాంతి వనంలో జరిగిన యోగా దినోత్సవ కౌంట్‌డౌన్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ... 'ఫామ్, ఫైబర్, ఫ్యాక్టరీ, ఫ్యాషన్,ఫారిన్' అనే ఐదు F మంత్రలో టెక్స్ టైల్ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పించారని పేర్కొన్నారు. ఇది వరంగల్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తుందని మంత్రి వెల్లడించారు.

.......MID DAY

**దామోదర్ రాజనరసింహ**

అందరికీ నాణ్యమైన విద్య, ఉచిత వైద్యం అందించడమే తమప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా జోగిపేటలో జరిగిన ఆందోల్ నియోజకవర్గ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలను విస్తరించి, జిల్లా స్థాయిలోనే 90% చికిత్స అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆందోల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని, 200 కోట్ల రూపాయలతో సింగూర్ లైన్ పనులు, పర్యాటక అభివృద్ధి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

......పిటిసి, సంగారెడ్డి

**ఆత్మనిర్భర్ పంచాయత్**

రాజేంద్రనగర్‌లోని NIRD & PR వేదికగా, కేంద్ర రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ పంచాయత్ కార్యక్రమం అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించినప్పుడే సర్పంచ్‌లకు నిజమైన గుర్తింపు లభిస్తుందని అన్నారు.

......పిటిసి, హైదరాబాద్

**బీజేపీ- రామచంద్రరావు**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. మెదక్ జిల్లా రామాయంపేటలో జరిగిన సమావేశంలో బీజేపీ జెండా ఆవిష్కరణ అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ... ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసి అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలన్నారు.

**<u>బైట్</u> ........**

ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు సహా పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

....పీటీసీ, మెదక్

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

ధర్మపురి నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. ధర్మపురిలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.... రైతులకు సంబంధించిన

పథకాలలో భాగంగా రైతు బీమా, రైతు భరోసా, రుణమాఫీ ద్వారా కోట్ల రూపాయలు అందజేసినట్లు వివరించారు.

**మంత్రి బైట్......**

.......పీటీసీ, జగిత్యాల

**జూపల్లి**

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలపై స్పందిస్తూ లారీల కొరత లేకుండా వెంటనే పంట తరలింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట తీసుకువచ్చిన వెంటనే తూకం వేయాలని, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా జరగాలని సూచించారు. ఈ కేంద్రంతో రవాణా ఖర్చులు తగ్గి, దళారుల జోక్యం లేకుండా రైతులకు సరైన మద్దతు ధర లభిస్తుందని మంత్రి చెప్పారు.

....పీటీసీ, నాగర్ కర్నూల్

**BRS**

ప్రజా పాలన పేరిటకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావంచనకు పాల్పడుతోందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నాయకుడు కేపీ వివేకానంద ఆరోపించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో ఈరోజు ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ప్రజా పాలనప్రగతి నివేదిక పేరిట నిర్వహించిన 99 రోజులకార్యక్రమం 60 రోజులు పూర్తి కావస్తుందని , ఇప్పటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదనివిమర్శించారు. మొదటి దఫా తీసుకున్న దరఖాస్తులతో కాలం గడిపిన కాంగ్రెస్‌ప్రభుత్వం... ప్రజా పాలన పేరిట మోసపూరిత కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లవిషయంలో గందరగోళం నెలకొందని, ఆర్థికంగాఉన్న వారికే ఇండ్లు ఇస్తున్నారని వివేకానంద ఆరోపించారు.

....డెస్క్

**నీట్-యుజి 2026**

వైద్యవిద్య ప్రవేశాల కోసం నిర్వహించే నీట్-యుజి 2026 పరీక్షకు రాష్ట్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా 24 పట్టణాల్లోని 199 కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. మన రాష్ట్రం నుండి సుమారు 73 వేల 84 మంది విద్యార్థులు హాజరుకానుండగా, హైదరాబాద్‌లోనే అత్యధికంగా 69 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాల తర్వాత ఎవరినీ అనుమతించరని, అభ్యర్థులు నిబంధనలు, డ్రెస్ కోడ్ పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. కలెక్టర్ల నేతృత్వంలోని జిల్లా కమిటీలు, బయోమెట్రిక్, ఫేస్ అథెంటికేషన్ వంటి కట్టుదిట్టమైన భద్రతా చర్యల మధ్య పరీక్షా ప్రక్రియను పర్యవేక్షిస్తాయి. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా అభ్యర్థులు గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

......MID DAY

**ADD TO NEET**

రేపు జరిగే NEET పరీక్ష సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పరీక్షలు రాసే అభ్యర్థుల కోసం 9392919743 హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అంకిత్ తెలిపారు. జిల్లాలో మొత్తం 3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి.. అన్ని కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

....పీటీసీ, కొత్తగూడెం

**సీపీ సజ్జనార్**

నీట్ పరీక్షల నేపథ్యంలో మేనేజ్‌మెంట్ కోటా సీట్ల పేరుతో మోసగించే దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సజ్జనార్ హెచ్చరించారు.

......MID DAY

**TGRJC**

రేపు జరగనున్న తెలంగాణ గురుకుల జూనియర్ కళాశాల-TGRJC ప్రవేశపరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో 16 సెంటర్లలో 3934 మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారని సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వి వెంకటేశ్వర్లు తెలిపారు.

.....పీటీసీ, సంగారెడ్డి

**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

గిరిజన మహిళలకు ఆర్థిక బలం, పట్టణ ప్రజలకు నాణ్యమైన అటవీ సేంద్రియ ఉత్పత్తులు అందించే వేదికగా 'భద్రగిరి మార్ట్' నిలుస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. ఈ రోజు మార్టును సందర్శించి అటవీ ఉత్పత్తులను పరిశీలించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ... ఆర్గానిక్ పంటలు పండించే గిరిజన రైతుల ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించి, స్థానిక గిరిజన కుటుంబాలకు ఆర్థిక బలాన్నిచ్చే ఉద్దేశంతో ఈ మార్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

......పీటీసీ, భద్రాచలం

**ఆది శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల జిల్లా మర్రిపల్లిలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టును ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలెక్టర్ గరీమా అగర్వాల్‌తో కలిసి ఈ రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...

**ఆది శ్రీనివాస్ బైట్**

.....పీటీసీ, సిరిసిల్లా

**వరంగల్ ఎంపీ**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేయాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు.

.......పీటీసీ, వరంగల్

**మెదక్ ప్రగతి పాలన**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం మెదక్ జిల్లాలో విజయవంతంగా అమలవుతోందని ఆ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.

.....పీటీసీ, మెదక్

**ఆసిఫాబాద్**

ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లో ప్రజాపాలన ప్రగతి సమావేశాలు ఉద్రిక్తంగా మారాయి. కలెక్టర్ హరిత అధ్యక్షతన జరిగిన ఈ రోజు జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవలక్ష్మి గ్యాస్ సబ్సిడీ అమలుపై తీవ్ర విమర్శలు చేయగా, అధికార పార్టీ నేతలతో వాగ్వాదం జరిగింది.

.........పీటీసీ, ఆసిఫాబాద్